# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

శనివారం 22, నవంబర్ 2025





# అగ్రగామిగా శ్రీరాంపూర్ ఏరియా

*** సంస్థ సీఎండి చేతుల మీదుగా బహుమతి స్వీకరించిన శ్రీరాంపూర్ జీఎం**

*** బొగ్గు నాణ్యత పెంపు పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్**

**నస్పూర్, నవంబర్ 21, ప్రభాతవార్త**

సింగరేణిలోనే అతిపెద్ద ఏరియా అయిన శ్రీరాంపూర్ వివిధ విభాగాల్లో సంస్థలోనే నెంబర్ వన్‌గా నిలుస్తోంది. సంస్థ ప్రధాన లక్ష్యాలలో ఒక్కటైన నాణ్యత విషయంలోనూ శ్రీరాంపూర్ ఏరియా తనదైన ముద్ర వేస్తోంది. 2024-2025 ఆర్థిక సంవత్సరానికి గాను 75 శాతంతో శ్రీరాంపూర్ ఏరియా క్వాలిటీలో ప్రథమ స్థానంలో నిలిచింది. బుధవారం హైదరాబాద్‌లోని సింగరేణి కార్యాలయంలో జరిగిన నాణ్యత వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో సంస్థ సీఎండీ బలరామ్ చేతుల మీదుగా శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్, ఇతర అధికారులు ప్రథమ బహుమతి స్వీకరించారు. బొగ్గు ఉత్పత్తి సంస్థగా పురుడు పోసుకొని మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ రంగాల వైపు అడుగులు వేస్తూనే సంస్థ ప్రధాన వ్యాపారం అయిన బొగ్గు ఉత్పత్తిలో కూడా ప్రత్యేక దృష్టి సారించింది సింగరేణి. ప్రైవేట్ సంస్థలు, విదేశాల నుంచి వస్తున్న పోటీని తట్టుకొని ఉన్న వినియోగదారులను కాపాడుకోవటం, కొత్త వినియోగదారులను ఆకర్షించటం ఒక్క నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి ద్వారానే సాధ్యమని గుర్తించింది. అందుకు అనుగుణంగానే నాణ్యత పెంపు లక్ష్యంగా ప్రతి ఏటా బొగ్గు నాణ్యత వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా ఒప్పందానికి అనుగుణంగా బొగ్గు సరఫరా జరిగేలా సీఎండీ బలరామ్ నాయకత్వంలో క్షేత్రస్థాయి నుంచి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.

### బొగ్గు నాణ్యత పెంపు పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న శ్రీరాంపూర్ జీఎం..

సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా శ్రీరాంపూర్‌లో ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్ సారథ్యంలో క్వాలిటీ విభాగం బొగ్గు నాణ్యత పెంపుకు అడుగడుగునా అవగాహన కార్యక్రమాలతో కృషి చేస్తోంది. స్వయంగా ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ సైతం గనులు, ఉపరితల గనులు, కార్మిక కార్య క్షేత్రాల పర్యటనలు, కార్యక్రమాల్లో బొగ్గు నాణ్యత ప్రాధాన్యతను వివరిస్తూ శ్రీరాంపూర్ ఏరియాలో క్వాలిటీ పెంపుకు కృషిచేస్తున్నారు. జీఎం ప్రత్యేక చొరవ, క్వాలిటీ విభాగం కృషి వెరసి బొగ్గు నాణ్యతలో శ్రీరాంపూర్ ఏరియా సింగరేణిలోనే మేటిగా నిలుస్తోంది. బహిరంగ మార్కెట్‌లో నెలకొన్న పోటీని తట్టుకొని వినియోగదారులను ఆకర్షించటం మిగతా 2లో..



# వయోవృద్ధుల సంక్షేమ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

*** మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**నస్పూర్, నవంబర్ 21, ప్రభాతవార్త**



వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డిసిపి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్యలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వయోవృద్ధులకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని, పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టంపై వృద్ధులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఫిర్యాదుదారులకు రక్షణ కల్పించడానికి ఎవరూ లేని పక్షంలో మిగతా 2లో..



# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 21, ప్రభాతవార్త :**

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని టీడబ్ల్యూజెఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే కు వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టుల సమస్యలను కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సురేందర్ రావు, పర్వతి రాజశేఖర్ మాట్లాడుతూ సంఘం రాష్ట్ర అడ్ హక్ కమిటీ కన్వీనర్ పిల్లి రాంచందర్, రాష్ట్ర ప్రధాన మిగతా 2లో..



# ఆసిఫాబాద్ ఎస్పీగా మహిళ ఐపీఎస్

**ఆసిఫాబాద్, నవంబర్ 21, ప్రభాతవార్త**



రాష్ట్రవ్యాప్తంగా 32 మంది ఐపీఎస్ లను శుక్రవారం వివిధ ప్రాంతాలకు బదిలీ చేయగా ఆసిఫాబాద్ జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ గా మహిళ ఐపీఎస్ ని ఖితపంత్‌కు కేటాయించారు. ఆదిలాబాద్ యాపాలగూడలో గల జిల్లా రెండవ బెటాలియన్ కమాండెంట్ గా విధులు నిర్వహిస్తున్న నిఖితపంత్‌ను జిల్లాకు బదిలీ చేశారు. ప్రస్తుతం ఎస్పీగా పనిచేస్తున్న కాంతిలాల్ పాటిల్ ను ఎడిసి గవర్నర్‌కు బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య కార్యదర్శి రామకృష్ణ రావు ఉత్తర్వులు విడుదల చేశారు. అయితే ప్రస్తుతం పని చేస్తున్న కాంతిలాల్ పాటిల్ ఈ సంవత్సరం జూన్ 5న బాధ్యతలు స్వీకరించగా కేవలం ఐదు నెలల 15 రోజుల్లోనే ఎస్పీ బదిలీ కావడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

# తెలంగాణ రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది

**★ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ**

**లక్షెట్టిపేట, నవంబర్ 21, ప్రభాతవార్త**

తెలంగాణ రైతు సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాల ద్వారా కృషి చేస్తుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం జిల్లాలోని లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ మిగతా 2లో..



# క్వాలిటీ విభాగంలో అగ్రగామిగా శ్రీరాంపూర్ ఏరియా

(మొదటిపేజీ తరువాయి)

మనం ఉత్పత్తి చేసే బొగ్గు నాణ్యత ద్వారానే సాధ్యమని, ప్రతీ ఉద్యోగి తనకు కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహిస్తూ అప్రమత్తతో బొగ్గు నుంచి షేల్ వేరు చేయాలని సూచిస్తున్నారు. లోడింగ్ పాయింట్‌లు, సీహెచ్‌పీలలో సేల్, మల్వ, తుంటలు, ఇనుప చువ్వలు వంటి ఇతర వస్తువులు ఎక్కడికి అక్కడ వేరు చేయాలని కరపత్రాలు, పోస్టర్లు, సందేశాల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. లేని పక్షంలో వినియోగదారులు మనం పంపే బొగ్గును తిరస్కరించటమే కాక పేనాల్టీలతో పాటు రవాణా ఖర్చుల రూపంలో ఏటా కోట్ల రూపాయలు నష్టపోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

## మరోసారి శ్రీరాంపూర్‌ను అగ్రగామిగా నిలపాలి

**- శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్**



బొగ్గు నాణ్యత విషయంలో ఉద్యోగులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. గురువారం జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాణ్యత విభాగంలో సంస్థ స్థాయిలో ఏరియాకు ప్రథమ బహుమతి రావటంలో కృషిచేసిన క్వాలిటీ విభాగం అధికారులను జీఎం ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఏడాది కూడా ఇప్పటి వరకు 78.50 శాతం ఉండగా, ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి 85 శాతంతో మరొక్కసారి సత్తాచాటి శ్రీరాంపూర్ ఏరియాను మరోసారి అగ్రగామిగా నిలపాలని జీఎం మునిగంటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇందారం ఓసీపీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ. వెంకటేశ్వర రెడ్డి, శ్రీరాంపూర్ ఓసీపీ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిప్ప వెంకటేశ్వర్లు, ఏజెంట్లు శ్రీధర్, రవి కుమార్, సిఎస్‌పి ఎస్‌ఈ చంద్రలింగం, పర్చేస్ అధికారి చంద్రశేఖర్, క్వాలిటీ ఇన్చార్జ్ మేనేజర్ కె. వెంకటేశ్వర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఇంజనీర్ నాగరాజు, సివిల్ ఇంజనీర్ సత్యనారాయణ, గ్రూప్ ఇంజనీర్ శ్రీనివాస భట్టాచార్య, వివిధ గనుల మేనేజర్లు, రక్షణ అధికారులు, పిట్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)

కార్యదర్శి బసవ పున్నయ్యల ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. దీర్ఘకాలికంగా జర్నలిస్టుల ఇండ్లు, ఇండ్ల స్థలాల సమస్య పెండింగ్ లో ఉందని, గతంలో హెల్త్ కార్డులు ఇచ్చినా అవి ఆసుపత్రులలో అనుమతించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రెడిటేషన్ ల కాలపరిమితి ముగిసి ఏడాదిన్నర గడిసినా నూతన కార్డులు మంజూరు చేయడం లేదని, కొత్త కార్డులు ఇవ్వాలని, రిటైర్డ్ జర్నలిస్టులకు ఫించన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు నీలి సతీష్, ఘనపురం మహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుల్లూరి సంతోష్, ఉపాధ్యక్షులు రవి, నాయకులు దాసరి లక్మన్, పిట్టల నాగేందర్, బర్ల కిరణ్, అబ్దుల్ సమీర్, రాజు, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

## కొమరం భీం జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం

**సిర్పూర్ (టి), నవంబర్ 21, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ ఐలయ్య ఆదేశాల మేరకు కొమరం భీం జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దుర్గం గురువేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున డిపిఐపి పాఠశాలలో ఖేలో ఇండియా షూటింగ్ బాల్ క్రీడలు నిర్వహించారు. ఖేలో ఇండియా షూటింగ్ బాల్ క్రీడలకు ముఖ్య అతిథిగా కొమరం భీం జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం పాల్గొన్నారు. మండల కేంద్రంలోని డిపిఐపి పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి కేలో ఇండియా షూటింగ్ బాల్ క్రీడల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నటువంటి ధోని శ్రీశైలం మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని ఆయన అన్నారు. క్రీడలు మానసిక లాసాన్ని పెంపొందిస్తాయని స్నేహభావాన్ని కలగజేస్తాయని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని దీనిని స్ఫూర్తిగా తీసుకొని క్రీడలు ఆడాలని అన్నారు. అదిలాబాద్ నిర్మల్ మంచిర్యాల్ కొముర‌ం భీం ఆసిఫాబాద్ విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి బహుమతిగా ఆసిఫాబాద్ రెండవ బహుమతి మంచిర్యాల్ మూడవ బహుమతి అదిలాబాద్ నాలుగవ నిర్మల్ కు మెమొంటో తో పాటు విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ధోని లావణ్య ఖేలో ఇండియా కోచ్ కడతల రాకేష్ ఆశ్రమ పాఠశాల పిడి మధు సరోజ జ్ఞానేశ్వరి బిజెపి మండల అధ్యక్షురాలుసిహెచ్ లావణ్య సాయి ప్రశాంత్ రవి శ్యామ్ రావు రంగన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల సంక్షేమ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

ఓల్డ్ ఏజ్ హోమ్స్/ స్వచ్ఛంధ సంస్థల సహాయంతో సంరక్షించడం జరుగుతుందని, ట్రిబ్యునల్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి సహాయం అందించడం జరుగుతుందని, వయోవృద్ధుల దరఖాస్తులను పోలీసు, రెవెన్యూ సిబ్బంది సానుకూల దృష్టితో చూడవలసిన అవసరం ఉందని తెలిపారు. తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం సంబంధించిన విధివిధానాలు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వయోవృద్ధులు tgseniorcitizens.gov.in వెబ్సైట్ ద్వారా వారి సంరక్షణకు సంబంధించిన దరఖాస్తు, ట్రిబ్యునల్‌కు అప్పీలు, ఎవిక్షన్ ఆర్డర్, అప్పిలేట్ అథారిటీకి దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ వెబ్‌సైట్ ద్వారా సీనియర్ సిటిజన్స్ యాక్ట్ చట్టాన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. వయోవృద్ధులు శారీరకంగా, మానసికంగా కలిగే ఇబ్బందులను ఫిర్యాదు చేయవచ్చని, రెవెన్యూ, పోలీస్, సంక్షేమ శాఖల సమన్వయంతో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వయోవృద్ధుల సంరక్షణ కొరకు అనేక చర్యలు తీసుకుంటుందని, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టంపై అందరూ అవగాహన కలిగి ఉండాలని, తద్వారా ప్రభుత్వ సేవలు వినియోగించుకోవచ్చు అని తెలిపారు. పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే డబ్బులను ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ఖర్చు చేయాలని, ఏదైనా సలహాలు సూచనల కొరకు అధికారులు ఎప్పుడు సిద్ధంగా ఉంటారని తెలిపారు. తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జాతీయస్థాయిలో జల సంరక్షణలో భాగంగా అవార్డు పొందిన జిల్లా కలెక్టర్‌ను తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు శాలువాతో సన్మానించారు. వయోవృద్ధులను సత్కరించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు జిల్లా కలెక్టర్ పై ప్రత్యేక పాట పాడి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వయోవృద్ధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది

(మొదటిపేజీ తరువాయి)

కమిటీ పరిధిలోని దండేపల్లి మండల కేంద్రంలో గల వెంకటేశ్వర కాటన్ మిల్లులో సిసిఐ ద్వారా చేపట్టిన పత్తి కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ... తెలంగాణ రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎకరానికి 14 నుండి 16 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని, ప్రభుత్వ నిబంధనలలో పేర్కొన్న 7 క్వింటాళ్ల అంశాన్ని సడలించి రైతులు ముందుగా నమోదు చేసుకున్న ప్రకారంగా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిఎండితో మాట్లాడి ఎల్ 1, ఎల్2, ఎల్3 అంశాలకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకునేందుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో కేటాయించిన 10 కొనుగోలు కేంద్రాలలో 6 కేంద్రాలు ప్రారంభించబడి కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని, ప్రతిరోజు 4 నుండి 5 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈసారి రైతుల సౌకర్యార్థం కపాస్ కిసాన్ యాప్ ద్వారా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు దళారీలను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిసిఐ కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని, ఈ సంవత్సరం క్వింటాల్ పత్తికి 8 వేల 110 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా అవాస్తవ ప్రచారాన్ని మానుకొని రైతు సంక్షేమం కోసం కలిసి రావాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రైతు సంక్షేమంలో భాగంగా 7 క్వింటాళ్ల అంశాన్ని పరిశీలించి రైతులు పండించిన పత్తిని కొనుగోలు చేసే దిశగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అధిక దిగుబడి సాధించిన రైతులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసి ధ్రువీకరించుకోవాలని, పంట ఉత్పత్తి ఆధారంగా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో చెన్నూర్, లక్షెట్టిపేట, బెల్లంపల్లి ప్రాంతాలలో కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని, జైపూర్ ప్రాంతంలో కొనుగోలు ప్రక్రియ ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైతులకు లబ్ధి చేకూరేలా పత్తిని కొనుగోలు చేయడం జరుగుతుందని, కౌలు రైతులు తమ పట్టాదారుల సమన్వయంతో వ్యవసాయ విస్తరణాధికారుల వద్ద వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. పంట సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ధృవపత్రాలు జారీ చేసే సమయంలో అధికారులు జాగ్రత్త వహించాలని, వివరాలు సక్రమంగా ఉన్నట్లయితే టి.ఆర్ జారీచేసి పత్తి కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులు కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకుని నిర్ణీత సమయానికి కొనుగోలు కేంద్రాలకు నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని తీసుకువచ్చే విధంగా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తహీనతపై అవగాహన అవసరం

## - తెలంగాణ స్టేట్ ఐఎంఏ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ సునీత

**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :**

ఎనీమియా ముక్త్ భారత్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రోగ్రాంలో భాగంగా గురువారం కాగజ్‌నగర్ మండలంలోని గన్నారం రెసిడెన్షియల్ గర్ల్స్ జూనియర్ కళాశాలలో ఎనీమియా డిటెక్షన్, హెల్త్ అవేర్నెస్ అనే అంశంపై అవగాహన కార్యకమ్రాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ స్టేట్ ఐఎంఏ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ సునీత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డాక్టర్ సునిత మాట్లాడుతూ ఎదిగే వయసులో పిల్లలు అన్ని విధాలా బాగుంటేనే భవిష్యత్తు ఆరోగ్యకరంగా ఉంటుందని, వివిధ రకాల వ్యాధుల నుంచి నివారణకు ముందస్తు చర్యల్లో భాగంగా ఎనిమియా ముక్త్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా 142 మంది విద్యార్థులకు హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ సునిత విద్యార్థులకు రక్తహీనత వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఐరన్ ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలని, విటమిన్ సి ఉన్నఆహార పదార్థాలు తీసుకోవాలని, భోజనానికి ముందు తర్వాత కాఫీ టీ తాగరాదని, ఐరన్ మాత్రలు వాడటానికి ముందు నులి పురుగుల నివారణ మాత్ర తీసుకోవాలని, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయకుండా వ్యక్తిగతం మరుగుదొడ్లు వాడాలని, వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాలని, భోజనానికి ముందు మల విసర్జన తర్వాత చేతులు పరిశుభ్రంగా కడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ పేపర్ మిల్లు సీఎస్ఆర్ మేనేజర్ రేవతి, సభ్యులు సుశీల, వైద్య సిబ్బంది, గన్నారం రెసిడెన్షియల్ గర్ల్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సునీత, సీఎస్ఆర్ మేనేజర్ రేవతి,తదితరులు

# వైద్య విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

## మంచిర్యాల జిల్లాకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలి - పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ

**నస్పూర్, నవంబర్ 21, ప్రభాతవార్త**

ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్య అభ్యసిస్తున్న వైద్య విద్యార్థులు చదువుకునేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో గల ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల పరిచయ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ సులేమాన్‌లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలలో పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించి నిష్ణాతులైన అధ్యాపకుల ద్వారా విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల అవసరమేరకు ఎంపీ లాడ్స్ నిధుల నుండి బస్సు సర్వీసు కల్పించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు క్రీడలకు సంబంధించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు ఏకాగ్రతతో ఇష్టపడి చదివి మంచిర్యాల జిల్లా పేరును రాష్ట్రంలోనే కాకుండా జాతీయస్థాయిలో వినిపించాలని తెలిపారు. తన తండ్రి, అక్క కూడా వైద్య విద్య అభ్యసించారని, విద్యార్థులు వైద్య రంగాన్ని ఎంపిక చేసుకోవడం అభినందనీయమని తెలిపారు. వైద్య విద్య పూర్తి చేసుకుని సమాజంలో ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఇటీవల కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి జల సంరక్షణ పురస్కారాలలో మంచిర్యాల జిల్లాలో జాతీయస్థాయిలో నిలబెట్టి జిల్లా కలెక్టర్ అవార్డు తీసుకోవడం అభినందనీయమని, విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని ఏకాగ్రతతో చదివి మంచిర్యాల జిల్లా పేరును జాతీయస్థాయిలో నిలపాలని ఆకాంక్షించారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, వైద్య విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను సమకూర్చడం జరిగిందని తెలిపారు. 32 ఎకరాల విస్తీర్ణంలో దాదాపు 250 కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మాణం చేపట్టడం జరిగిందని, వైద్య కళాశాలకు అనుబంధంగా చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు 2 నెలలలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, జిల్లాలోని లక్షెట్టిపేట, చెన్నూర్, బెల్లంపల్లి ప్రాంతాలలో సామాజిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బందిపై అధికారులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.






## సింగరేణి ఉద్యోగి కుటుంబీకులకు చెక్కు అందజేత

**బెల్లంపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త**

సింగరేణి ఉద్యోగం చేస్తూ ఇటీవలె మృతిచెందిన ఈపీ ఆపరేటర్ వీర్ల శ్రీధర్ కుటుంభీకులకు ఖైరిగుర ప్రాజెక్ట్ అధికారి మచ్చగిరి నరేందర్ శుక్రవారం రోజున భీమా చెక్కును అందజేశారు. అందులో జిఐఎస్ చెక్కు ఒక లక్ష ఇరవై ఐదు వేలతో పాటు ఏంఏంసి మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ కృష్ణ మూర్తి, ఎస్ఓటు జిఎం కె. రాజమల్లు, మేనేజర్ శంకర్, సంక్షేమ అధికారి రజిని కుమార్, ఏఐటియుసి నాయకుడు రాయిని రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లా కలెక్టర్‌ను సన్మానించిన ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

**నస్పూర్, నవంబర్ 21, ప్రభాతవార్త**

ఇటీవల జాతీయస్థాయిలో జల సంరక్షణలో భాగంగా భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు పొందిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌ను శుక్రవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి. కృష్ణ, బెజ్జంకి జగన్, రాష్ట్ర ప్రభుత్వ పర్యావరణ చట్టం అథారిటీ సభ్యులు గుండేటి యోగేశ్వర్, విశ్రాంత ఉద్యోగులు కె. సత్యనారాయణ, అడ్డగూరి భూమన్న, కె. నాగేశ్వర్, రాజ మల్లయ్య, కే.మల్లయ్య, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**నిర్మల్ పట్టణం, నవంబర్ 21, ప్రభాతవార్త**



జలసంచాయ్ జనభాగీదారీ అవార్డును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఇటీవలి న్యూఢిల్లీలో కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్ పాటిల్ చేతుల మీదుగా స్వీకరించినందున, శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. జిల్లాకు ప్రతిష్టాత్మకమైన అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. డిఆర్డిఓ విజయలక్ష్మిని ఎమ్మెల్యే సన్మానించి, అభినందించారు. అంతకుముందు పలువురు ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు కలెక్టర్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాకు ప్రతిష్టాత్మక అవార్డు రావడంలో అధికారుల కృషి విలువైనదని అన్నారు. ముమ్మందు రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ జిల్లా జాతిని మరింత నిలిపేలా తోడ్పాటును అందించాలని తెలిపారు.



## క్యాతనపల్లిలో హమాలీల సేవకు కొత్త కార్యాలయం

**రామకృష్ణాపూర్, నవంబర్ 21, ప్రభాతవార్త**

క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని గద్దెరాగడి మెయిన్ రోడ్‌లో హమాలీ సంఘం కార్యాలయాన్ని గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఏడవ వార్డు మాజీ కౌన్సిలర్ హమాలీ సంఘం గౌరవాధ్యక్షులు పొలం సత్యనారాయణ ప్రధాన అతిథిగా హాజరయ్యారు. సంఘ అధ్యక్షుడు గంగయ్య, హమాలీ కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పొలం సత్యనారాయణ మాట్లాడుతూ, క్యాతనపల్లి హమాలీ సంఘం కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను. ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## సింగరేణిలో నేడు డయల్ యువర్ సీఎండీ కార్యక్రమం

**జైపూర్, నవంబర్ 21, ప్రభాతవార్త**

నేడు సింగరేణి సీఎండీ బలరామ్‌తో ఫోన్‌లో మాట్లాడే డయల్ యువర్ సీఎండీ కార్యక్రమం నిర్వహించబడును. సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు 04023311338 ఫోన్ నంబర్‌లో కార్మికులు, ఉద్యోగుల కుటుంబ సభ్యులు రక్షణ, ఉత్పత్తి, ఉత్పాదకత వైద్య సదుపాయాలకు సంబంధించిన తమ అభిప్రాయాలు, సూచనలు పంచుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యాజమాన్యం ఒక ప్రకటన విడుదల చేసింది.



కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## ఘనంగా డీసీసి అధ్యక్షురాలు జన్మదిన వేడుకలు

### - కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**మంచిర్యాల నవంబర్ 21 ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని మంచిర్యాల ఎమ్మెల్యే నివాసంలో మంచిర్యాల కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల ప్రభుత్వ హాస్పిటల్‌లో పేషెంట్లకు పండ్లను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొక్కిరాల సురేఖకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు ఐక్యత మార్చ్ పాదయాత్ర

### - మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ యువజన అధికారి శైలి బెల్లాల్

**నస్పూర్, నవంబర్ 21, ప్రభాతవార్త**

సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఐక్యత మార్చ్ కార్యక్రమంలో భాగంగా నేడు ఉదయం 9:30 గంటలకు జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం వరకు ఏక్ భారత్ ఆత్మ నిర్భర్ భారత్ పాదయాత్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇన్చార్జి జిల్లా యువజన అధికారి, మేరా యువ భారత్ ఉమ్మడి జిల్లా అధికారి శైలి బెల్లాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, అనధికారులు, యువతీ యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## సెయింట్ జాన్స్ పాఠశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్ట్

**రామకృష్ణాపూర్, నవంబర్ 21, ప్రభాతవార్త**



పట్టణంలోని సెయింట్ జాన్స్ హైస్కూల్లో శుక్రవారం ఫుడ్ ఫెస్ట్-2025ను నిర్వహించారు. విద్యార్థులు స్వయంగా సిద్ధం చేసిన వివిధ రకాల వంటకాలను పాఠశాల ప్రాంగణంలో ఆకర్షణీయంగా ప్రదర్శించారు. హైదరాబాదు బిర్యాని, కేక్స్, హలీమ్, చికెన్ కబాబ్స్ వంటి రుచికరమైన వంటకాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చెఫ్‌ల వేషధారణతో విద్యార్థులు మరింత ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ పోస్నాల సుమన్, డైరెక్టర్ పోస్నాల వినయ్ మాట్లాడి, విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



నగర సంకీర్తనలో పాల్గొన్న మహిళలు, భక్తులు

## ముగిసిన నగర సంకీర్తన

**తాండూర్, నవంబర్ 21 ప్రభాతవార్త :**

మండలంలోని మాదారం టౌన్ షిప్ లో శుక్రవారం నగర సంకీర్తన ఘనంగా ముగిసింది. ఉదయం 5:30 గంటలకు శ్రీ కోదండ రామాలయం నుంచి నగర సంకీర్తన ప్రారంభమై కాలనీలోని వీధుల గుండా కొనసాగింది. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. శ్రీ కోదండ రామాలయం, భూలక్ష్మి, శివాలయం, పోచమ్మ, పెద్దమ్మ ఆలయాల్లో భక్తులు దీపారాధన చేసి పూజలు చేశారు. కార్తీక మాసం పాడ్యమి నుంచి మార్గశిర పాడ్యమి వరకు భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన నెలరోజుల పాటు కొనసాగింది. భగవాన్ నామస్మరణ, భజనలు, కీర్తనలతో కాలనీలలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది.



దుప్పట్లు అందజేస్తున్న రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరి బాయి

## గ్రామ ప్రజలకు దుప్పట్లు పంపిణీ

**ఆసిఫాబాద్, నవంబర్ 21,ప్రభాతవార్త :**

ఆసిఫాబాద్ మండలంలోని కొలం సాలె గూడ గ్రామాన్ని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరి బాయి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశమై లబ్ధిదారులకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గ్రామ సమస్యలను చర్చించారు. పిఎం జన్మన్ ద్వారా నూతనంగా మంజూరైనా ఇళ్లకు భూమి పూజ చేశారు. అనంతరం కుమ్ర ఈశ్వరి బాయి రాజు ఫౌండేషన్ ద్వారా గ్రామంలోని 20 కుటుంబాలకు స్వచ్ఛందంగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొలం సంఘం జిల్లా అధ్యక్షులు ఆత్రం జలపతి, గ్రామ కార్యదర్శి పద్మ, గ్రామస్తులు ఉన్నారు.

## క్రికెట్ కిట్టు అందజేత

**ఆసిఫాబాద్, నవంబర్ 21, ప్రభాతవార్త :**

క్రికెట్ పోటీల్లో దేశ స్థాయిలో ఎంపికై జిల్లాకు మంచి పేరు తీసుకరావాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్తే.... జిల్లా కేంద్రంలోని స్థానిక ఉర్దూ బాలికల పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న షేక్ సీమా జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో ఎంపికై రాష్ట్రస్థాయి పోటీలకు వెళుతున్న నేపథ్యంలో క్రీడాకారినికి ప్రాక్టీస్ నిమిత్తం క్రికెట్ కిట్టును ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఎంపికైన ఆమె రాష్ట్రస్థాయిలో కూడా రాణించాలని, జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



క్రికెట్ కిట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కోవాలక్ష్మి

# పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం బిల్లులు వెంటనే చెల్లించాలి

**- 8 కోట్ల అప్పు ఊబిలో మహిళలను ముంచిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా అధికారులు**

**- నవంబర్ 24 నుంచి మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు - మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు సిఐటియూ పిలుపు**

**మంచిర్యాల, నవంబర్ 21, ప్రభాతవార్త**

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం సిఐటియూ జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం రోజు జిల్లా కార్యాలయంలో దాసరి రాజేశ్వరి అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా సంకె రవి సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు, దాసరి రాజేశ్వరి, జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలోని పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా పనిచేస్తున్న ఏజెన్సీ నిర్వాహకులకు, కార్మికులకు రావలసిన కోడిగుడ్ల, వంట, టిఫిన్ బిల్లు, వేతనాలు రాకపోవడం మూలంగా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సుమారు 8 కోట్లకు పైగా డబ్బులు మంచిర్యాల జిల్లాలో పెండింగ్‌లో ఉన్నాయని, అప్పులు చేసి వంట చేసి పెట్టినా కూడా బిల్లులు ఇవ్వకపోవడం ఏమిటని...? ఈ సందర్భంగా ప్రభుత్వాలను, జిల్లా అధికారులను సిఐటియు ప్రశ్నిస్తుందని, చేసిన అప్పులకు వడ్డీలు కట్టుకోలేక సతమతమవుతున్న వారిపై రోజురోజు బెదిరింపులు, వేధింపులు పెరిగిపోతున్నాయని, సకాలంలో బిల్లులు వేతనాలు ఇవ్వలేని దుస్థితిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయా? అని ఈ సందర్భంగా అడుగుతున్నామని, వారానికి మూడు కోడిగుడ్లు పెట్టాలని నిబంధన పెట్టిన ప్రభుత్వాలు, ఎనిమిది నెలలు గడిచిపోయిన బిల్లును ఎందుకు చెల్లించడం లేదం లేదు?. ప్రతినెల బిల్లులు, జీతాలు రాకుండా వంట నిర్వహణ ఎలా సాధ్యమవుతుందో కనీస సోయి ప్రభుత్వాలకు, అధికారులకు లేదాని ప్రశ్నించారు. టీచర్లకు, వంట నిర్వాహకులకు మధ్య తగాదాలు పెట్టించడానికి ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయి. పెండింగ్ లో ఉన్న 8 కోట్ల రూపాయలను వెంటనే చెల్లించాలని సిఐటియు డిమాండ్ అని తెలిపారు. పెండింగు బిల్లులు, వేతనాలు చెల్లింపు, వేధింపులు, బెదిరింపులు, తొలగింపులు విరమించుకోవాలని నవంబర్ 24 నుంచి జిల్లా జిల్లా వ్యాప్తంగా నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, అప్పటికి ప్రభుత్వం, అధికారులు స్పందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలకు మధ్యాహ్న భోజన కార్మికులు సిద్ధమవుతారని తెలియజేశారు. ఈ సమావేశంలో ఎండీ రఫియా జిల్లా కార్యదర్శి, ఎండి కరీంబీ జిల్లా ఉపాధ్యక్షురాలు, జిల్లా కమిటీ సభ్యులు ఉగ్గే ఉమ, మధునమ్మ, సరిత తదితరులు పాల్గొన్నారు.




## ప్రతీ ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 21, ప్రభాతవార్త :**

వాహనాలు కలిగిన ప్రతీ ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించాలని ఆసిఫాబాద్ ఎస్సైఎ బాలాజీ వరప్రసాద్ పేర్కొన్నారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా నెంబర్‌ప్లేట్ లేని బైక్ ను గుర్తించి సీజ్ చేసినట్లు తెలిపారు. ప్రతీ వాహనదారుడు తమ వాహనాలకు నెంబర్ ప్లేట్లు పెట్టుకోవాలన్నారు. లేనిపక్షంలో వాహనాన్ని సీజ్‌చేస్తామని హెచ్చరించారు. సెల్ ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపడం, ట్రిబుల్ రైడింగ్ చేయడం, రాంగ్ రూట్ లో వాహనాలు నడిపితే వారిపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జైపూర్‌లో చెన్నూర్ ఏరియా పిడిఎస్‌యూ మహాసభలు

**జైపూర్, నవంబర్ 21, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో శుక్రవారం పిడిఎస్‌యూ చెన్నూర్ ఏరియా మహాసభ నిర్వహించి నూతన కమిటీ ఎన్నుకున్నారు. పిడిఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు పి.సికిందర్ ఆధ్వర్యంలో సభను ప్రారంభించగా ముఖ్య వ్యక్తులుగా పిడిఎస్‌యూ జిల్లా ఇంచార్జి బ్రహ్మానందం, జిల్లా అధ్యక్షుడు రెడ్డి చరణ్ మాట్లాడారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఉదయం గ్రామీణ ప్రాంతం నుండి వచ్చి సాయంత్రం వరకి కళాశాలలో ఉన్నప్పటికీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం లేక తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ప్రభుత్వం మధ్యాహ్న భోజనం పెడతానని కమిటీలు వేసినప్పటికీ, మాటలకే పరిమితమైంది తప్ప ఎక్కడ అమలు గావడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చేముందు విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రధాన పాత్ర పోషిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల గురించి పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యా కాషాయకరణ పెంచి పోషిస్తూ విద్యార్థుల మెదళ్లను మతోన్మాదం వైపు మళ్లించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ జిల్లా నాయకులు మనోహర్, అంజి, రాహుల్, అవినాష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.




సభను ఉద్దేశించి మాట్లాడుతున్న పి.డి.ఎస్.యూ జిల్లా ఇంచార్జ్ బ్రహ్మానందం

## బెల్లంపల్లిలో సామూహిక వందేమాతర గీతాలాపన

**బెల్లంపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యంలో మెయిన్ బజార్ వద్ద సామూహిక వందేమాతరం గీతాలాపన గేయం ఆలపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల హేమాజీ సామూహిక వందేమాతరం కార్యక్రమ జిల్లా సహ ఇంచార్జ్ పులగం తిరుపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశమంతట జరుగుతున్న సామూహిక వందేమాతరం గీతలాపన చేయడం జరిగింది. ఆనాడు బ్రిటిష్ వాళ్లని వెళ్లగొట్టడానికి ఈ వందేమాతర గీతం అందరిలో స్ఫూర్తినిచ్చింది, ధైర్యాన్ని నింపింది అన్నారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్తలు పట్టణ ప్రజలు పాల్గొనడం సంతోషకరమని వారు అన్నారు. అలాగే నరేంద్ర మోదీ పరిపాలనలో దేశం సుభిక్షంగా ఉంది. మన దేశం ఆర్థికపరంగా ముందుకెళ్లాలంటే స్వదేశీ వస్తువులనే కొని మన జిడిపిని పెంపొందించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్, జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గోమాస కమల, జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రావణ్, మాజీ కౌన్సిలర్ రాజు లాల్ యాదవ్, సీనియర్ నాయకులు మద్దర్ల శ్రీనివాస్, కోయల్కర్ గోవర్ధన్, జిదుల రాములు, పట్టణ ఉపాధ్యక్షులు సల్లం సుమలత, పట్టణ కోశాధికారి సంతోష అగర్వాల్, షేక్ గౌస్ బాబా, ఎర్రోజు శ్రీనివాస్, కోదాటి కళావతి, గర్రెపల్లి రాకేష్, గంపల చంద్ర మొగిలి మరియు వ్యాపారవేత్తలు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# స్థానిక ప్రజల సంక్షేమం, భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటాం

### మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ - బెల్లంపల్లి పోలీస్ వారి ఆధ్వర్యంలో గిరిజన వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**బెల్లంపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త**

మారుమూల అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన కుటుంబాల వృద్ధులకు చలి నుండి రక్షణ కల్పించేందుకు బెల్లంపల్లి రూరల్ పోలీస్ వారి ఆధ్వర్యంలో నెన్నెల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖర్జీ అనే మారుమూల గ్రామంలో అమెరికాలో ఉన్న గుడిమల్ల మమత సహకారంతో 150 రగ్గు దుప్పట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ హాజరై దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ చలి తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో, వారికి రక్షణ కల్పించేందుకు సామాజిక బాధ్యతలో భాగంగా పోలీస్ అధికారులు స్వయంగా గిరిజన గ్రామాలను సందర్శించి ఈ ప్రాంతం లో ఉన్న సమస్యలు తెలుసుకొని, స్థానిక ప్రజల సంక్షేమం, భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని, ఇటువంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింతగా కొనసాగుతాయని డీసీపీ తెలిపారు. ప్రజల అండతో పోలీస్ వ్యవస్థ మరింత బలపడుతుందని, సామాజిక సేవలో పోలీసులు ఎప్పుడూ ముందుంటారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా దుప్పట్లను డొనేట్ చేసిన గుడిమల్ల మమత కు డీసీపీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సిఐ సిహెచ్ హనోక్, నెన్నెల్ ఎస్ ఐ ప్రసాద్ మరియు నెన్నెల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





అటవీ రక్షణ కోసం సిబ్బందికి వాహనం అందజేస్తున్న అధికారులు

## అడవులు కాపాడితేనే జీవవైవిధ్యం నిలుస్తుంది

### - రాష్ట్ర పీసీసీఫ్ ఎలీసింగ్ మేరు

**చింతలమానేపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త :**

అటవీ సంపద మనందరి బాధ్యతని రాష్ట్ర పిసిసిఎఫ్ ఎలీసింగ్ మేరు అన్నారు మండలంలోని కర్జవెల్లి రేంజ్ అటవీ ప్రాంతంలో శుక్రవారం పర్యటించారు. రేంజ్ పరిధిలోని దీందా బండల్ హెటి, అటవీ ప్రాంతాల్లో ఉన్న పోడు భూములను, అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్న భూములను పరిశీలించారు. అనంతరం మొక్కలు నాటారు. సిబ్బందికి అటవీ రక్షణ కోసం ఫైర్, పెట్రోలింగ్ కు సంబందించిన వాహనం అందజేశారు. అడవుల ప్రాముఖ్యత, అటవీ జంతువుల సంరక్షణపై గ్రామాల్లో ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎఫ్డీపీటీ శాంతారాం, డిఎఫ్ఓ నీరజ్ కుమార్ టిబ్రేవాల్, ఎఫ్డీఓ సుశాంత్, ఎఫ్ఆర్ఓ సుభాష్, ఎస్సై ఇస్లావత్ నరేష్, ఎఫ్ఎస్ఓలు, ఎఫ్ బీ ఓ లు, అటవీ సిబ్బంది ఉన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న అల్లూరి రాజు

## అమ్మ జ్ఞాపకార్ధంగా అగర్ గూడలో చలి దుప్పట్లు పంపిణీ

**పెంచికల్ పేట్, నవంబర్ 21, ప్రభాతవార్త :**

మండలంలోని అగర్ గూడ గ్రామంలో శుక్రవారం ఆదర్శ సేవ కార్యక్రమం జరిగింది. గ్రామానికి చెందిన అల్లూరి రాజు తన తల్లి అల్లూరి అంకుబాయి జ్ఞాపకార్ధంగా నిరుపేద వృద్ధులకు చలి దుప్పట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అమ్మ జ్ఞాపకాన్ని స్మరించుకుంటూ చలికాలం మొదలైన సందర్భంగా వృద్ధులకు కొంత వెచ్చదనం అందించాలని భావించి అమ్మ పట్ల ప్రేమ గౌరవానికి ఇది ఒక చిన్న నివాళిగా సహాయం అందించానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సత్య సాయిబాబా శత జయంతి వేడుకలను జయప్రదం చేయాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 21, ప్రభాతవార్త**

సత్య సాయిబాబా శత జయంతి వేడుకలను జయప్రదం చేయాలని శ్రీ సత్య సాయి సేవ సమితి సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23న జిల్లా కేంద్రంలోని గుండి రోడ్డులో సత్య సాయి సేవ సదన్ లో వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, నగర సంకీర్తన, గణపతి అభిషేకం తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. అదేవిధంగా ఆసుపత్రి లో రోగులకు పండ్ల పంపిణీ, మధ్యాహ్నం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సేవ సమితి సభ్యులు కోరారు.

## టీఎస్ యుటిఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

**చింతలమానేపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని ఎమ్మార్సీ దుబ్బగూడా నందు టీఎస్ యుటిఎఫ్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపెల్లి ఉషన్న మాట్లాడుతూ. ప్రభుత్వం నూతన పి.ఆర్.సి అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న డి ఏ లను వెంటనే విడుదల చేయాలని, ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న వివిధ రకాల బిల్లులను ప్రభుత్వం మంజూరు చేయాలని, బోధనేతర కార్యక్రమాల పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుర్ర మహేందర్ గౌడ్, బి సచిన్ మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి సంఘ పక్షాన కృషి చేస్తామని తెలియజేశారు. తదనంతరం టీఎస్ యుటిఎఫ్ చింతలమానేపల్లి మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గంలో అధ్యక్షులు బుర్ర మహేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు సెడ్మకే కిరణ్ కుమార్, కోశాధికారి గండం రాజన్న, ప్రధాన కార్యదర్శి బర్పుత్ వార్ సచిన్, కార్యదర్శులు, ఏ రాకేష్, కునాల్, శ్రీజా నందిని ఎస్ ఓ కేజీబీవీ, శ్రీదేవి కేజీబీవీ పై కమిటీని సంఘ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో, మురళి, శ్రీకాంత్ గౌడ్, నిచల్, తిరుపతి, సాయి తేజ, పరమేశ్వర్, సంతోష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.







## గోలేటి సిహెచ్పిలో నల్ల బ్యాడ్జీలతో కార్మికుల నిరసన

**తాండూర్, నవంబర్ 21, ప్రభాతవార్త :**

బెల్లంపల్లి ఏరియాలోని గోలేటీ సి హెచ్ పి లో శుక్రవారం హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ పతెం రాజబాబు మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ హైమద్ లను అరెస్టు చేయడం ప్రజాస్వామికమని, వారి అరెస్టును ఖండిస్తున్నామన్నారు.సింగరేణి కార్మికులకుమెడికల్ బోర్డు ను వెంటనే పెట్టాలని, కార్మికులకు పేర్క్స్ అలవెన్స్ లపై ఐటి మాఫీ చేయాలని, సొంతింటి పథకం వెంటనే అమలు చేయాలని, మారుపేర్లు సరిచేసి కార్మికులు బిడ్డలకు ఉద్యోగులు ఇవ్వాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దత్తు, బాలేష్, ఇనుష్, రాజేష్ కార్మికులు పాల్గొన్నారు.

## పాత్రికేయులకు ఇల్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలి

**కెరమెరి, నవంబర్ 21, ప్రభాతవార్త :**

పాత్రికేలకు ఇల్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సిఐటియు మండల కన్వీనర్ కుటికెల ఆనంద్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్న పాత్రికేయులకు ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి, ప్రజలకి వారధిగా పనిచేస్తున్న పాత్రికల సమస్యలు నెరవేర్చడంలో ప్రభుత్వాలు నిరక్ష్యం వహిస్తున్నాయని ఆరోపించారు. ఏళ్ల తరబడి వివిధ పత్రికల్లో కొనసాగుతున్న విలేకరులు దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారని. వారికి నెల నెల జీతాలు ఉండవు పాత్రికేయుల కుటుంబ పోషణ కోసము అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దశాబ్దాలుగా వివిధ పత్రికలో పనిచేస్తున్న విలేకరులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు పాత్రికేయులకు ఇందిరమ్మ ఇల్లు, ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రైవేటు పాఠశాలల్లో జర్నలిస్టు పిల్లలకు రాయితీ కల్పించాలని వారి పిల్లలకి ఫ్రీ ఎడ్యుకేషన్ ఇప్పించాలని డిమాండ్ చేశారు.



## పెద్దమ్మతల్లి మాలాధారణ.. భక్తుల ఆత్మీయ సేవ

**సారంగాపూర్, నవంబర్ 21, ప్రభాతవార్త:**



పెద్దమ్మతల్లి మాల ధరించిన భక్తులు

మండలంలోని కౌట్ల(బి) గ్రామంలో శ్రీగిరి క్షేత్రంలో వెలిసిన పెద్దమ్మతల్లి దేవాలయ మూడవ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం పెద్దమ్మతల్లి భక్తులు మాల ధరించారు. ఈ మాలాధారణ ఉత్సవం ముగిసేంతవరకు భక్తులు తమను తము మైమరచి దేవత సేవలో లీనమవుతారు. ప్రతి సంవత్సరం జరిగే ఈ మాసిక అనుష్ఠానంలో భక్తులు 11 రోజులపాటు అమ్మవారి సేవలో మానసిక శాంతిని అనుభవిస్తారు. అమ్మవారి కృపా, ఆమె ప్రగాఢ కటాక్షం, చల్లని చూపు ప్రతి భక్తునిపై ఎప్పుడూ ఉంటాయని వారు విశ్వసిస్తారు. ఈ సందర్భంగా మాల ధరించిన స్వాములు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాల ధరించి అమ్మవారి సేవ చేయడం ఒక పవిత్ర కర్తవ్యంగా భావిస్తామని, అమ్మవారి దయ, ఆశీర్వాదం పట్ల మాకు పటుదృఢమైన విశ్వాసం ఉంది అని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో గ్రామం నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలందరికీ ఈ ఉత్సవంలో భాగస్వాములు కావాలని, అమ్మవారి ఆశీర్వాదాన్ని పొందాలని పిలుపునిచ్చారు. అమ్మవారి ఉత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొని, అమ్మవారి దయతో వారి జీవితం శాంతియుతంగా సాగాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. ఈ ఉత్సవం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో దేవాలయంలో ఆధ్యాత్మిక ఉత్సాహం నిండిపోయింది.

# ఏటిసి ద్వారా నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ

### - పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ

**మంచిర్యాల, నవంబర్ 21, ప్రభాతవార్త**

ప్రభుత్వం అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి స్వయం ఉపాధి పొందేలా అవకాశాలు కల్పించడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో గల అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఎ.టి.సి.)ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ వై. రమేష్‌లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా వివిధ ట్రేడ్‌లలో నిరుద్యోగ యువతకు వృత్తి విద్య శిక్షణ అందించి ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని, కోర్సు శిక్షణ అనంతరం అప్రెంటిస్ సమయంలో దాదాపు నెలకు 12 వేల రూపాయల వరకు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు వృత్తి విద్య శిక్షణ అందించి వారి నైపుణ్యాన్ని అభివృద్ధి చేసి భవిష్యత్తులో ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఏటిసి సెంటర్‌ను సందర్శించిన ఎంపీ

## ఘనంగా ముదిరాజ్ జెండా పండుగ

### గ్రామాల వారీగా ఐక్యతను పలికించిన ముదిరాజ్ సమాజం

**సారంగాపూర్, ప్రభాతవార్త:**



మండలంలోని అన్ని గ్రామాల్లో ముదిరాజ్ సమాజం జెండా పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర నాయకత్వం సూచనల మేరకు ప్రతి గ్రామంలో ముదిరాజ్ సంఘ భవనాలపై జెండాలను ఎగురవేసి ఐక్యతను ప్రదర్శించారు. సమాజం బలపడేందుకు ఇలాంటి కార్యక్రమాలు చాలా దోహదపడతాయని స్థానిక నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం తమ కులం బీసీ–డి వర్గంలో ఉన్నందున, బీసీ–ఎ వర్గంలో చేర్చాలని ప్రభుత్వానికి ఇప్పటికే వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ డిమాండ్ నెరవేరే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అంతర్జాతీయ మత్స్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గంగపుత్రులతో సమానంగా సొసైటీల్లో తమకూ వాటాలు కల్పించాలని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. జెండా పండుగలో మండలంలోని అన్ని గ్రామాల ముదిరాజ్ నాయకులు, యువత, పెద్దలు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు.

## భీమన్న గుట్ట రక్షణకు చర్యలు తీసుకోవాలి

### ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్‌కు వినతిపత్రం

### ముదిరాజ్ నాయకుల భేటీ

**సారంగాపూర్, నవంబర్ 21, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలో ఉన్న భీమన్న గుట్ట అన్యాక్రాంతం అవుతుందని రక్షణకు చర్యలఉు తీసుకోవాలని ముదిరాజ్ సమాజ నాయకులు అన్నారు. శుక్రవారం ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సమాజ నాయకులు మాట్లాడుతూ భీమన్న గుట్టపై ఇప్పటికే అనధికార నిర్మాణాలు, ఆక్రమణలు పెరుగుతున్నాయని, విలువైన ఈ భూమిని కాపాడి ముదిరాజ్ కులస్తుల ఆధీనంలోకి తీసుకురావాలని నాయకులు కోరారు. అనంతరం చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ సానుకూలంగా స్పందించి భూమి సమస్యపై ముఖ్యమంత్రితో స్వయంగా మాట్లాడి, ముదిరాజ్ కులస్తుల ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని విధాలుగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గంగాధర్ ముదిరాజ్, జిల్లా నాయకులు యటగారి సాయన్న, దేవేందర్, హరీష్, ఉమామహేశ్వర్, దొడ నర్సయ్య, సుంకరి సాయి, ఆనంద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

**సారంగాపూర్, నవంబర్ 21, ప్రభాతవార్త:**



జిల్లా కేంద్రంలోని మారుతి ఇన్ కన్వెన్షన్ హాల్‌లో జిల్లా అధ్యక్షుడు సమరసింహ రెడ్డి అధ్యక్షతన యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి, తెలంగాణ స్టేట్ ఇంచార్జి రోష్ని జైస్వాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో యువ నాయకుల పాత్ర కీలకమని, ప్రతి నియోజకవర్గంలో యువతను బలమైన కార్యకర్తలుగా తీర్చిదిద్దేందుకు యూత్ కాంగ్రెస్ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో 20 శాతం సీట్లు యువజన కాంగ్రెస్ నాయకులకు కల్పించే బాధ్యతను తాను స్వయంగా తీసుకున్నట్లు తెలిపారు. పార్టీ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం కల్పించాలని, యువతే పార్టీకి బలం, వారు ముందుకు వస్తే ఏ రంగంలోనైనా విజయాలు సాధించగలరని ఆయన అన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ యువతను చేర్చుకొని పార్టీని బలోపేతం చేయాలి అని పిలుపునిచ్చారు. నిర్మల్ జిల్లాకు మొదటిసారిగా వచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి, స్టేట్ ఇంచార్జ్ రోష్ని జైస్వాల్‌లకు సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సాక్‌పెల్లి సురేందర్ శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు హర్షద్, నిర్మల్ పట్టణ అధ్యక్షుడు సాయి ప్రతాప్, జిల్లా ఉపాధ్యక్షులు దశరథ్ నిఖిల్, నిర్మల్–ముధోల్–ఖానాపూర్ నియోజకవర్గాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, అసెంబ్లీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**ఉట్నూర్, నవంబర్ 21, ప్రభాతవార్త:**

మండలంలోని పాత ఉట్నూర్‌కి చెందిన మాజీ ఏపీవో మెస్రం మనోహర్ భార్య ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముంజం లక్ష్మణ్ సతీమణి క్యాన్సర్‌తో బాధపడుతూ ఇటీవలే మరణించారు. బోయవాడ కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్ జాదవ్ ప్రేమ తనయుడు సాయికిరణ్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి కుటుంబాలకు ధైర్యం చెప్పారు, పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న వాడ బలిజ సంఘం నాయకులు

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు

**మంచిర్యాల, నవంబర్ 21, ప్రభాతవార్త**

వాడబలిజ సేవా సంఘం మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బోడెంకి మహేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువకులు నాయకులు కలిసికట్టుగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా వాడ బలిజ సేవా సంఘం గౌరవ ఆధ్యక్షులు ఎర్రోళ్ల మల్లయ్య చేతుల మీదిగా జెండాను ఎగరవేసి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వాడబలిజాల ఐక్యత వర్ధిల్లాలి, జై వాడబలిజ జై జై వాడబలిజ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంచిర్యాల పట్టణ అధ్యక్షులు గగ్గూరి సత్తయ్య మాట్లాడుతూ, నవంబర్ 21 ప్రపంచంలోని అన్ని దేశాలు రాష్ట్రాల జిల్లాల ప్రజలు మత్స్యకారుల దినోత్సవం ఘనంగా చేస్తున్నప్పటికీ మత్స్యకారుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని, ఇప్పటికీ మత్స్యకారులకు విద్య వైద్యం రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నారని మంచిర్యాల జిల్లాలో మత్స్యకారులు అంటే వాడబలిజ, బెస్తలు, గంగపుత్ర, ఉన్నారని వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపరచడానికై ఎలాంటి షరతులు లేకుండా 100 సబ్సిడీతో ఐదు లక్షల రుణం ఇవ్వాలని 50 సంవత్సరాల నిండిన మత్స్యకారులకు పింఛన్ ఇవ్వాలని, జిల్లాలో మండల కేంద్రాల్లో మత్స్య మార్కెట్లు ఏర్పాటు చేయాలని, ఇప్పటికీ వాడ బలిజ కులానికి కుల సర్టిఫికెట్లు అధికారులు నిరక్ష్యంల్ల వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గారే శంకర్, జిల్లా కోశాధికారి గగ్గూరి రాజన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి బోడెంకి కుమార్, చెవుల మధునయ్య, ఎర్రోళ్ల రాజేష్, పానేం సుధాకర్ నాగుల రమేష్, చిక్కాల నగేష్, గంప నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోక్లస్ట్-2025 క్రీడలు ప్రారంభోత్సవం

### - బహుమతి ప్రధానోత్సవానికి ఎండి ఎన్. బలరాం హాజరు

**మందమర్రి, నవంబర్ 21, ప్రభాతవార్త**

మందమర్రి ఏరియాలోని స్థానిక ఇల్లందు క్లబ్‌లో సోక్లస్ట్-2025 క్రీడలను ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, మందమర్రి సేవ సమితి అధ్యక్షురాలు వాణిలు జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాల నుండి విచ్చేసిన ఆఫీసర్లు మరియు వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక స్వాగతం తెలియజేశారు. సోక్లస్ట క్రీడలు నవంబర్ 21 నుండి 23 వరకు కొనసాగి, 23వ తేదీన బహుమతి ప్రధానోత్సవంతో ముగియనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఈ ఏడాది సోక్లస్ట (సింగరేణి ఆఫీసర్స్ క్లబ్ షటిల్ టేబుల్ టెన్నిస్ టెన్నికాయిట్) పోటీలకు అనుమతి ఇచ్చిన సంస్థ చైర్మన్ అండ్ ఎం.డి ఎన్. బలరాం మరియు సంస్థ డైరెక్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి ఆదేశాల మేరకు ఈసారి లాన్ టెన్నిస్‌ను కొత్తగా చేర్చినందుకు వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు ప్రకటించారు. ప్రతిభను కనబరచేందుకు, గెలుపోటములను సహజంగా స్వీకరించే క్రీడాస్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కే. రఘు కుమార్ (బి.పి.ఏ రీజినల్ సేఫ్టీ జి.ఎం), శ్రీరాంపూర్ జిఎం ఎం. శ్రీనివాస్, బెల్లంపల్లి జి.ఎం ఎం. విజయ భాస్కర్ రెడ్డి, ఎస్ఓటు జిఎం లలితేంద్ర ప్రసాద్, సీఎంఓఏఐ ప్రెసిడెంట్ రమేష్, ఏజెంట్ ఎస్.కె (సోక్లస్ట కోఆర్డినేటర్) అబ్దుల్ ఖాదిర్, డీజీఎం పర్సనల్ అశోక్‌తో పాటు వివిధ ఏరియాల సీనియర్ అధికారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





లబ్దిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

## కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణి

**సిరికొండ, నవంబర్ 21, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి ్ర, షాదీముబారక్ చెక్కులను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ముఖ్య అతిగా హాజరై పంపించేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం కొండాపూర్ సమీపంలో జరుగుతున్న బ్రిడ్జి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. త్వరితగతిన నాణ్యతతో పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ఏఆర్ డీఎస్పీ ఆధ్వర్యంలో కార్టర్ సెర్చ్

### - అనుమానాస్పద 44 బైకులు స్వాధీనం

### - 68 కేసుల్లో రూ. 22 వేల పెండింగ్ చలాన్లు వసూలు

**సారంగాపూర్, నవంబర్ 21, ప్రభాతవార్త:**

మండలంలో శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు ఆదిలాబాద్ ఏఆర్ డీఎస్పీ కమతం ఇంద్రవర్ధన్ ఆధ్వర్యంలో కార్టర్ సెర్చ్ నిర్వహించారు. రొటీన్ చెక్‌లో భాగంగా అనుమానాస్పదంగా కనిపించిన 44 బైకులను స్వాధీనం చేసుకుని వాటి పత్రాలను పూర్తిగా పరిశీలించారు. పరిశీలనలో సరైన రిజిస్ట్రేషన్ పత్రాలు, బీమా, లైసెన్స్ లేని వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. మొత్తం 68 కేసుల్లో పెండింగ్‌లో ఉన్న రూ. 22,000 విలువైన చలాన్లు వసూలు చేసినట్లు డీఎస్పీ ఇంద్రవర్ధన్ తెలిపారు. కార్టర్‌సెర్చ్ కార్యక్రమంలో భోథ్ సీఐ గురుస్వామి, ఎస్సైలు శ్రీసాయి, సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**లక్ష్మణచాంద, నవంబర్ 21, ప్రభాతవార్త:**

జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ తరపున నిర్మల్‌లో (జల సంరక్షణ నీటి సద్వినియోగం) జాతీయ స్థాయిలో అత్యుత్తమ దక్షి ణాదిలో రాష్ట్రాలలో ఉత్తమ " జల సంచాయ్ జన భాగీదారి " పురస్కారాన్ని అందుకున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ అవార్డు రావడం జిల్లాకు గర్వకారణం అని కొనియాడారు. లక్ష్మణచాంద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒడ్నాల రాజేశ్వర్, మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొజ్జ అశోక్, శేఖర్ రెడ్డి, బొంగురాల మల్లేష్, ఎరకారి నరేష్, సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

# సౌకర్యాలు, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

### ఉద్యోగులు హాజరు శాతం మెరుగుపరుచుకోవాలి - శ్రీరాంపూర్ జీఎం ఎం. శ్రీనివాస్

**నస్పూర్, నవంబర్ 21, ప్రభాతవార్త**

సింగరేణి సంస్థ ఉద్యోగులకు సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తుందని శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఏరియా స్టోర్స్‌లో అమ్మవారి ఆలయం, కార్యాలయం ఎదుట నూతనంగా నిర్మించిన షెడ్డులను శ్రీరాంపూర్ జీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, ఏరియా స్టోర్స్‌లో సమావేశాల కొరకు స్టేజి ముందు నూతన షెడ్డు ఏర్పాటు చేసుకోవడం హర్షణీయమని, ఉద్యోగుల పదవి విరమణ, ఇతర సమావేశాలకు ఉపయోగకరంగా ఉంటుందని, అమ్మవారి ఆలయం ముందు షెడ్డు నిర్మాణానికి ఉద్యోగులు ఆర్థికంగా సహకరించడం అభినందనీయమని, ఈ షెడ్డులను ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని గనులు, విభాగాలకు కావలసిన యంత్రాలు, యంత్ర పరికరాలు ఏరియా స్టోర్స్‌లో భద్రపరచడం జరుగుతుందని, కావలసిన యంత్రాలు యంత్ర సామాగ్రిని ముందుగానే తెప్పించుకొని సంబంధిత విభాగాలకు పంపించాలని, అవసరమైన ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం గనులు, విభాగాలలో ఉద్యోగుల హాజరు శాతం తగ్గుతుందని, తప్పనిసరిగా ఉద్యోగులు వారి హాజరు శాతాన్ని మెరుగుపరుచుకోవాలని, సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు తప్పనిసరిగా ప్రతి నెల 16 నుంచి 20 మస్టర్లు చేస్తూ సంస్థ పురోగతికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్



షెడ్డును ప్రారంభిస్తున్న శ్రీరాంపూర్ జీఎం

ఎస్వోటు జీఎం కుర్మ రాజేందర్, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కే. వెంకటేశ్వర్ రెడ్డి గారు, ఏజీఎం (ఫైనాన్స్) పి. సుమలత, ఇందారం ఓసీపీ పీవో ఏ. వెంకటేశ్వర రెడ్డి, డీజీఎంలు మల్లయ్య, ఎం. దామోదర్, సిహెచ్‌పి ఎస్ఈ చంద్రలింగం, ఏరియా సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి, టింబర్ యార్డ్ అధికారి రామ్మోహన్ రావు, పిట్ సెక్రటరీలు కుమార్, సమ్మయ్య, ఏరియా స్టోర్స్, టింబర్ యార్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యవసాయ క్షేత్ర పర్యటన

### - వ్యవసాయ విధానాలపై అవగాహన

**సారంగాపూర్, నవంబర్ 21, ప్రభాతవార్త:**



మండలంలోని చించోళి(బి) లోని తెలంగాణ మైనార్టీ బాలుర ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జీవశాస్త్ర ఉపాధ్యాయుడు పోతుగాని రామకృష్ణ వ్యవసాయంపై ప్రత్యక్ష అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను గ్రామంలోని వ్యవసాయ క్షేత్రాలకు తీసుకువెళ్లి పంటల సాగు, విత్తనాల ఎంపిక, నీటి నిర్వహణ, సేంద్రియ పద్ధతులు వంటి అంశాలను వివరించారు. కేవలం పాఠ్యపుస్తకాల పరిమితిలో కాకుండా, క్షేత్ర స్థాయిలో వ్యవసాయం ఎలా సాగుతుందో ప్రత్యక్షంగా చూపడం ద్వారా విద్యార్థుల్లో ఆసక్తి పెంచడం లక్ష్య ్యమని ఉపాధ్యాయుడు తెలిపారు. అనంతరం విద్యార్థులను ఆహార ధాన్యాల ప్రాసెసింగ్ ఫ్యాక్టరీకి తీసుకువెళ్లి అక్కడి పనితీరును పరిచయం చేశారు. ఈ పర్యటన ద్వారా వివిధ రకాల పంటలు ఎలా పండిస్తారు, సేంద్రియ వ్యవసాయం ప్రయోజనాలు, రసాయన వినియోగం వల్ల కలిగే నష్టం, భూసారం క్షీణత, ఆధునిక సాగు పద్ధతులు, అధిక దిగుబడులకు ఉపయోగించే నూతన సాంకేతికతల గురించి తెలుసుకున్నామని విద్యార్థులు తెలిపారు. తమకు అమూల్యమైన పరిజ్ఞానం అందించిన ఉపాధ్యాయునికి కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర స్థాయిలో గురుకుల విద్యార్థినుల ప్రతిభ కిరీటం

### - కాన్సోలేషన్ ప్రైజ్ గెలిచిన డి. వైష్ణవి

**సారంగాపూర్, నవంబర్ 21, ప్రభాతవార్త:**




విద్యుత్, ఇంధన వనరుల సంరక్షణపై అవగాహన కల్పించేందుకు విద్యుత్, ఇంధన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పాఠశాల, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో చిత్రలేఖన పోటీలు నిర్వహించేందుకు భారత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల జామ్, సారంగాపూర్ మండలానికి చెందిన విద్యార్థినులు డి. వైష్ణవి, కే. జోషిక పాఠశాల స్థాయి పోటీల్లో ఎంపికై రాష్ట్ర స్థాయి ప్రతినిధులుగా నిలిచారు. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన రాష్ట్ర స్థాయి చిత్రలేఖన పోటీల్లో ఈ విద్యార్థినులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ పోటీల్లో డి. వైష్ణవి అత్యుత్తమ ప్రతిభ కనబర్చడం ద్వారా రూ. 7,500 కాన్సోలేషన్ ప్రైజ్‌ను గెలుచుకుంది. ఈ విజయాన్ని పురస్కరించుకుని ప్రిన్సిపాల్ బి. సంగీత, పాఠశాల సిబ్బంది విద్యార్థినులు డి. వైష్ణవి, కే. జోషికలను, వారి తల్లిదండ్రులను, ఈ పోటీలకు వారికి మార్గదర్శకత్వం అందించిన ఉపాధ్యాయులు స్వరూప, స్వప్నలను ప్రత్యేకంగా అభినందించారు.

## సెల్‌ఫోన్ పోతే ఆందోళన వద్దు

### - వాంకిడి ఎస్ఐ మహేందర్

**వాంకిడి, నవంబర్ 21, ప్రభాతవార్త :**



సెల్‌ఫోన్ పోయినా, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని, సిఇఐఆర్ పోర్టల్ ద్వారా తిరిగి పొందవచ్చని వాంకిడి ఎస్ఐ మహేందర్ అన్నారు. ఆసిఫాబాద్ కు చెందిన లక్కరావ్ రెడ్మీ మొబైల్ వాంకిడి మార్కెట్ ఏరియాలో పోవడం వల్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో సీఈఐఆర్ పోర్టర్ ద్వారా ట్రేస్ చేసి బాధితుడికి అప్పగించినట్లు తెలిపారు. మొబైల్ ట్రేస్ చేయుటలో ప్రతిభ కనబర్చిన పోలీస్ కానిస్టేబుల్ నయీంను ఎస్ఐ ప్రత్యే కంగా అభినందించారు. అనంతరం ఎస్ఐ మహేందర్ మాట్లాడుతూ పోగొట్టుకున్న, చోరికి గురైన ఫోన్లు త్వరితగతిన పట్టుకోవడానికి సిఇఐఆర్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. సంబంధిత వెబ్సైట్లో వినియోగదారులు తమ మొబైల్ ఫోన్ల వివరాలను నమోదు చేసుకుంటే పోగొట్టుకున్న సందర్భాల్లో సులభంగా స్వాధీనం చేసుకోవచ్చున్నారు. సెల్ఫోన్ పోయినా, దొంగిలించబడినా త్వరగా స్పందించి సిఇఐఆర్ పోర్టల్లో ఫిర్యాదు చేసినట్లయితే మొబైల్ ట్రేస్ కావడానికి ఎక్కువ అవకాశం ఉంటుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ మేరకు బాధితుడు లక్కెరావు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ముదిరాజ్‌లను బీసీ-ఎ వర్గంలో చేర్చాలి

### - సిరికొండలో ముదిరాజ్ జెండా ఆవిష్కరణ

**సిరికొండ, నవంబర్ 21, ప్రభాతవార్త:**

ముదిరాజ్‌లను బీసీ-డి వర్గం నుండి బీసీ-ఎ వర్గంలోకి మార్చాలని మండల ముదిరాజ్ సంఘం గౌరవాధ్యక్షుడు ఒరగంటి పెంటన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ముదిరాజ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘ పదాధికారులు, గ్రామాల నుండి వచ్చిన ముదిరాజ్ కులస్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల ముదిరాజ్ సంఘం గౌరవాధ్యక్షుడు ఒరగంటి పెంటన్న మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో గణనీయమైన సంఖ్యలో ఉన్న ముదిరాజ్ కులస్థుల అభివృద్ధి కోసం ఏర్పాటైన ముదిరాజ్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు కనీసం వెయ్యి కోట్లు నిధులు విడుదల చేయాలని ఆయన కోరారు. ముదిరాజ్ సమాజ అభ్యున్నతికి ప్రత్యేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పెంటన్న అన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు విజయ్‌కుమార్, మల్లారెడ్డి, అశోక్, వీరన్న, మహేందర్, శ్రీనివాస్, ప్రవీణ్, శ్రీ వర్ధన్, మనీల్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

## - టీడబ్ల్యూజేఎఫ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు తొట్ల మల్లేష్ యాదవ్

నస్పూర్, నవంబర్ 21, ప్రభాతవార్త

జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు తొట్ల మల్లేష్ కోరారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ ఏవో రాజేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టీడబ్ల్యూజేఎఫ్ దీర్ఘకాలికంగా పనిచేస్తుందని, పాత్రికేయుల అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా కృషి చేస్తోందన్నారు. వేలాది మంది సభ్యత్వం కలిగిన ఫెడరేషన్, సుదీర్ఘంగా పెండింగ్‌లో ఉన్న ఇండ్ల స్థలాలు, అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, రిటైర్డ్ జర్నలిస్టులకు పింఛన్లు, మహిళా జర్నలిస్టులకు రాత్రి పూట రవాణా సౌకర్యం తదితర సమస్యలపై ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు చేస్తుందని అన్నారు. ఇండ్ల స్థలాల సమస్య ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉందని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హైదరాబాద్‌లోని వేయి మంది జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను కేటాయించగా సుప్రీంకోర్టు తీర్పుతో సమస్య మళ్లీ మొదటికి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం కొత్త విధానం తీసుకురావాల్సిన అవసరం ఉందని, హైదరాబాద్ తో పాటు మున్సిపల్ కార్పొరేషన్లు, జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నివాస సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇండ్ల స్థలాలు, ఇండ్లు మంజూరు చేసి సమస్య శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు. మరో వైపు అక్రిడిటేషన్ల గడువు కాలం ఏడాదిన్నరగా స్టిక్కర్లతో కొనసాగిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలు వెంటనే ఏర్పాటు చేసి కొత్త కార్డులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు కార్పొరేట్, ప్రయివేటు ఆసుపత్రులు గౌరవించడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సర్కారు కొత్త విధానం తేచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నదని, అదే విధానాన్ని జర్నలిస్టులకు వర్తింపజేసి కంట్రిబ్యూషన్ మాత్రం ప్రభుత్వమే భరించాలని కోరారు. కార్మిక శాఖ పరిధిలో ఉన్న త్రైపాక్షిక కమిటీలను ప్రకటించి, సమావేశాలు ఏర్పాటు చేసి కలం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తొట్ల మల్లేష్ యాదవ్, చింతకింది మధుసూదన్, జాతీయ కౌన్సిల్ సభ్యులు ముత్యం వెంకటస్వామి, కోశాధికారి క్యాతం రాజేష్, ఉపాధ్యక్షులు అరికెల్ల జీవన్ బాబు, తలారి సమ్మయ్య, నాయకులు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఏవోకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

# 150 ఏళ్ల వందేమాతరం ఘనోత్సవం

## - స్వాతంత్ర్య సంగ్రామ స్ఫూర్తిని గుర్తుచేసిన గీతాలాపన
## - ప్రతి భారతీయుడు దేశాభివృద్ధికి బాధ్యత తీసుకోవాలని పిలుపు



గీతాలాపన చేస్తున్న గ్రామస్తులు

మందమర్రి, నవంబర్ 21, ప్రభాతవార్త

వందేమాతర గీతం ప్రచురించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మందమర్రి మండలంలోని ఆదిల్పేట్ చౌరస్తాలో సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆనాటి స్వాతంత్ర్య సంగ్రామ జ్ఞాపకాలను స్మరించుకుంటూ, వందేమాతరం నినాదం ప్రజల్లో విప్లవాత్మక చైతన్యాన్ని రగిలించిందని, బ్రిటిష్ ప్రభుత్వానికి ముచ్చెమటలు పట్టించిన నినాదమిదేనని కార్యక్రమంలో మాట్లాడిన నాయకులు పేర్కొన్నారు. ప్రతి భారతీయుడు వందేమాతర గీతాన్ని గుండెల్లో నింపుకుని దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో గ్రామ ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీ నాయకులు డివి దీక్షితులు, దేవర్నేని సంజీవరావు, గిరినేటి జనార్ధన్, వంజరీ వెంకటేష్, పెంచాల రంజిత్, దుర్గం మల్లేష్, బోర్లకుంట లక్షుఋఋ ౖణ్, ఎనుగందుల రాజయ్య, ధారవేణి రవి, కాపురపు వినయ్, రాచర్ల మహేందర్, కొమురోజు రాము, సుంకరి ప్రవీణ్, ఏనుగందుల సత్యం, సాయి తదితరులు పాల్గొన్నారు.

# బేటీ బచావో-బేటీ పడావోపై అవగాహన సదస్సు

## - బాల్యవివాహ నిర్మూలనపై విద్యార్థుల్లో చైతన్యం

బజార్‌హత్నూర్, నవంబర్ 21, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ మిషన్ శక్తి మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో, చైల్డ్ మ్యారేజ్ 30 రోజుల ప్రత్యేక క్యాంపులో భాగంగా బాల్య వివాహ ముక్త్ భారత్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల కలిగే మానసిక, శారీరక, సామాజిక అవరోధాలను విద్యార్థులకు వివరించారు. మన పరిసరాల్లో ఎక్కడైనా బాల్యవివాహం జరిగే అవకాశం కనిపించిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే పిల్లలందరికీ రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకోవాలని, ఏదైనా హక్కుకు భంగం కలిగితే వెంటనే సహాయం కోరాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం డిహెచ్ఈడబ్ల్యూ ఆర్థిక అక్షరాస్యత నిపుణులు నిఖిలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణతో చదువుకుని అభివృద్ధి సాధిస్తే తమ కుటుంబానికి, సమాజానికి, దేశానికి గర్వకారణం అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్ ఎన్జీవో మండల కోఆర్డినేటర్ నారాయణ, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సంగీత, అధ్యాపకులు బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






# జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి

## - పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి

తిర్యాని, నవంబర్ 21, ప్రభాతవార్త :

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే అమలు చేయాలని పిడిఎస్ యూ కొమరం భీం జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తిర్యానిలో మండల కమిటీ ఆధ్వర్యంలో పిడిఎస్ యూ మండల మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి, మాజీ నాయకులు రాజేష్ లు మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం లాగానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందుతుందని వారు ఆరోపించారు. విద్యార్థులకు సంబంధించి గత నాలుగు సంవత్సరాల నుండి పదివేల కోట్లకు పైగా పెండింగ్ లో ఉన్న ఫీజు రియాంబర్స్ మెంట్, స్కాలర్ షిప్పు లను విడుదల చేయకుండా విద్యార్థులను మోసం చేస్తుందని విమర్శించారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అసెంబ్లీ సాక్షి గా అప్పటి విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని చెప్పి అమలు చేయలేదన్నారు. కనీసం ఇప్పుడున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థుల ఆకలి కేకలను దృష్టిలో ఉంచుకొని మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. మంచిర్యాల నుండి వచ్చే అర్ టి సి బస్సు రైస్ మిల్ వరకు మాత్రమే వస్తుందని. దీనితో విద్యార్థులు అక్కడ నుండి చాలా దూరం నడుచుకుంటూ కళాశాలకు వెళ్తూ వస్తూ ఎన్నో అవస్థలకు గురవుతున్నారని విద్యార్థుల సౌకర్యం కోసం ఆ బస్సును ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు నడిపించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మండల కేంద్రంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ మండల నాయకులు జగజంపుల తరుణ్, చునార్కార్ దేవదాస్, చునార్కార్ ప్రశాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతి